W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
20-7-2025





## విప్లవకారుల మృతదేహాలకు భయపడుతున్న బిజేపి

విప్లవకారుల మృతదేహాలకు బిజేపి నేతలు భయపడుతున్నారని, హతమార్చిన తర్వాత మృతదేహాలను కుటుంబీకులకు ఇచ్చేందుకు జంకుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు -తెలిపారు. మరణించిన తర్వాత కూడా విప్లకారులు ప్రజలను చైతన్యవంతులను చేస్తారనే భయంతో బిజేపినేతలు జంకుతున్నారని, విప్లకారులను లేకుండా చేయడం ఎవరితరం కాదన్నారు.

03



## కిచిడీలో పురుగులు ప్రత్యక్షం

- తినకుండా నిరసన తెలిపిన విద్యార్థినులు
- మూడు రోజులుగా ఇదే పరిస్థితి...
- పిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని విద్యార్థినిలు ఆగ్రహం
- పురుగులు ఉన్నది వాస్తవం...
- బియ్యం వెనక్కి పంపామంటున్న ప్రిన్సిపాల్
- ప్రాజెక్ట్ అధికారి ఉన్న హెడ్ క్వార్టర్‌లో ఘటన

07



# మధిర రైల్వేకి ఆంధ్ర గిట్టుబాటు!

08

## ఇక్కడి ఆదాయం విజయవాడకు

- సికింద్రాబాద్ నుంచి విజయవాడకే మారిన దిక్సూచి?
- రైలు ఆగదు... ఆదాయం పోతుంది
- మధిర రైల్వే స్టేషన్‌పై ఆంధ్ర పరిపాలన ఛాయలు!

ఖమ్మం, మహా

తెలంగాణ రాష్ట్రంలోకి రావాల్సిన ఆదాయం మరోసారి ఆంధ్రకు తరలిపోతోంది. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన 11 సంవత్సరాల తరువాత కూడా పరిపాలనా పరంగా కేంద్రం తీసుకుంటున్న అన్యాయ నిర్ణయాలు ఇప్పుడు మధిర రైల్వే స్టేషన్ రూపంలో బయటపడుతున్నాయి. ఇప్పటివరకు సికింద్రాబాద్ డివిజన్‌లో కొనసాగుతున్న మధిర రైల్వే స్టేషన్‌ను తాజాగా ఏర్పాటైన సౌత్ కోస్టల్ రైల్వే జోన్‌లోని విజయవాడ డివిజన్ పరిధిలోకి మార్చడం ద్వారా అది తెలంగాణ కోసమే కాదని స్పష్టం అవుతోంది. ఈ మార్పుతో పాటు మధిరకు వస్తున్న రైల్వే ఆదాయం, పరిపాలన మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోకి వెళ్లిపోతుంది.

### రైల్వే పరిపాలనలో మార్పు ..

తెలంగాణ రైల్వే ప్రయాణికులకు ఇది షాక్‌కు దారి తీసే వార్తే. దశాబ్దాలుగా సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న మధిర రైల్వే స్టేషన్‌ను ఇప్పుడు విజయవాడ డివిజన్ పరిధిలోకి తీసుకెళ్లే ప్రక్రియ మొదలైంది. కొత్తగా ఏర్పాటు చేసిన సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి ఈ మార్పు జరుగుతుంది. ఆపై మధిరకు సంబంధించి ప్రతి పైసా ఆదాయం, సర్వీసుల నిర్వహణ, రైళ్ల ఆపరేషన్లు అన్నీ ఆంధ్ర ప్రదేశ్ పరిపాలనలోకి వెళ్తాయి.

### వైఖరి మారిన రైళ్లు - ఆగకుండా వెళ్తున్న వైనం...

ఇప్పటికే మధిరలో పలు కీలక రైళ్లు నిలిపేయడం లేదన్న ఉలిక్కిపడే వాస్తవం బయటపడింది. ఉదాహరణకు, పద్మావతి ఎక్స్‌ప్రెస్, కరీంనగర్ ఎక్స్‌ప్రెస్ వంటివి ఖమ్మం నుంచి విజయవాడ వెళ్లేటప్పుడు మధిరలో ఆగుతున్నా, తిరుగు ప్రయాణంలో ఆగడం లేదు. ఇదే విధంగా మధిర ప్రజలకు అవసరమైన రైళ్లను తగ్గించేందుకు ఇదే తొలిదశ కాగలదన్న భావన గట్టిపడుతోంది. ఇది కేవలం పరిపాలనా మార్పే కాదు... ప్రజలపై మౌనంగా వేసిన బాదుడే.



## మారిన పాలకులు... మారని వసతి గృహం!

రాష్ట్రంలో ప్రభుత్వం మారింది... పాలకులు మారిపోయారు... కలెక్టర్లు, అధికారుల బదిలీలు జరిగిపోయాయి. కానీ ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం బాలుర వసతి గృహంలో చదువుకునే విద్యార్థుల పరిస్థితి మాత్రం ఒక్క చుక్క కూడా మారలేదు. వానలు పడినా గదులే లేవు.

02



# మారిన పాలకులు... మారని వసతి గృహం!

**రాష్ట్రంలో ప్రభుత్వం మారింది... పాలకులు మారిపోయారు... కలెక్టర్లు, అధికారుల బదిలీలు జరిగిపోయాయి. కానీ ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం బాలుర వసతి గృహంలో చదువుకునే విద్యార్థుల పరిస్థితి మాత్రం ఒక్క చుక్క కూడా మారలేదు. వానలు పడినా గదులే లేవు... చలి వేసినా కంచె గోడలే! విద్యార్థుల జీవితం శిథిల గదుల్లో చిక్కుకుంది. వారిని రక్షించాల్సిన ప్రభుత్వం ప్రశ్నల ఎదురుగానే పక్కకు తప్పుతోంది. ప్రభుత్వం స్పందించకపోతే ఈ అమాయక విద్యార్థుల తలరాతలు ఎవరు మార్చాలి?**

ఎర్రుపాలెం మహా

- శిథిల గదుల్లో చదువుతున్న ఆశలు!
- విద్యార్థుల జీవితం గోడల క్రింద ముక్కలవుతోందా?
- ఎర్రుపాలెం వసతి గృహం శవస్థికా?
- చదువే ఆయుధమన్న పిల్లలకు సడలిన పైకప్పులు!



అంధకారంలో విద్యార్థుల చదువులు

చదువంటే ఆశ. చదువుతోనే జీవితం మారుతుంది. కాని చదవాలంటే కనీస వసతులు ఉండాలి. అలాంటి వసతులే లేకుండా విద్యార్థులు అంధకార గదుల్లో చదువుతున్న పరిస్థితి ఎక్కడైనా చూస్తే అది రామన్నపాలెం బాలుర వసతి గృహంలోనే చూడాలి. ఈ వసతి గృహాన్ని కేంద్ర మాజీ మంత్రి పివి రంగయ్య నాయుడు గారు 1992 ఆగస్టు 28న ప్రారంభించారు. అప్పట్లో దాని నిర్మాణం గర్వకారణంగా ఉండేదని స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు. అయితే కాలం గడిచినకొద్దీ నాణ్యతను కోల్పోయిన ఈ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. పైకప్పు నుండి పెచ్చులు ఊడి పడుతున్నాయి. గదులు తడుస్తున్నాయి. విద్యార్థులు అస్తిమొస్తి మధ్య అక్షరాల కోసం పోరాడుతున్నారు.

## హృదయాన్ని ద్రవించే దృశ్యాలు

విద్యార్థులు వర్షాల్లో తడుస్తూ, ఎండల్లో అలమటిస్తూ, చలిలో వణుకుతూ చదువుతున్న దృశ్యం చూస్తే హృదయం కలిచివేస్తుంది. గోడల తడిచిన వాసన గదుల్లో నిండి ఉంటుంది. కొన్నిచోట్ల వదిలిపెట్టిన మరమ్మతుల కారణంగా రాళ్లకుప్పల మధ్య విద్యార్థులు నిద్రిస్తున్నారు. ఇది చదువులో కేంద్రీకరణ పెంచే వాతావరణమా? లేక భయభ్రాంతులకు గురిచేసే శిక్షణ శిబిరమా?

## సరైన ఆహారం లేదు

ఇది ఒక్క గదుల సమస్య కాదు. వసతిగృహంలో ఉండే సిబ్బంది పట్ల కూడా విద్యార్థులకు తీవ్ర అసంతృప్తి ఉంది. హైజీన్ లేదు. భద్రత లేదు. సరైన ఆహారం లేదు. విద్యార్థుల జీవితం లైట్ కాదు... ప్రతిరోజూ ఓ పోరాటం. పక్కనే ఉన్న స్థానిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నా... తిరిగొచ్చే వసతి గృహంలో నరకయాతన అనుభవిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందుతున్నారు. "ప్రభుత్వం ఇలానే నిర్లక్ష్యంగా చూస్తే... మా పిల్లల చదువు భవిష్యత్తే అంధకారమవుతుంది" అని గోరుతున్నారు. వారి వేదనకు పోషకులైన పాఠశాల టీచర్లు కూడా వసతి గృహం పునఃనిర్మాణాన్ని కోరుతున్నారు.



## ప్రభుత్వం స్పందించాలి

ఇప్పటికైనా స్పందించాల్సిన సమయం వచ్చింది. జిల్లా కలెక్టర్ స్వయంగా వసతి గృహాన్ని పరిశీలించి, తక్షణం నివేదిక ఇవ్వాలి. అవసరమైన నిధులను మంజూరు చేసి కొత్త భవన నిర్మాణానికి దారితీయాలి. విద్యార్థుల భద్రతకు ప్రత్యేకంగా భద్రతా సిబ్బందిని నియమించాలి. శుభ్రత, ఆహార నాణ్యత, మెరుగైన వసతులు కల్పించాలి. ఎలాగైనా పిల్లల తలరాతలు మార్చాలి అంటే... వసతి గృహాల వాస్తవం మారాలి.

# విప్లవకారుల మృతదేహాలకు భయపడుతున్న బిజేపి

**హామీలు నెలవేర్చకుంటే పోరుబాట తప్పదు**

**సమాజాన్ని కాపాడడంలో ముందుండేది కమ్యూనిస్టులే**

**సిపిఐ జిల్లా మహసభల్లో కూనంనేని సాంబశివరావు**

**మధిర, మహా:** విప్లవకారుల మృతదేహాలకు బిజేపి నేతలు భయపడుతున్నారని, హతమార్చిన తర్వాత మృతదేహాలను కుటుంబీకులకు ఇచ్చేందుకు జంకుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు –తెలిపారు. మరణించిన తర్వాత కూడా విప్లకారులు ప్రజలను చైతన్యవంతులను చేస్తారనే భయంతో బిజేపినేతలు జంకుతున్నారని, విప్లకారులను లేకుండా చేయడం ఎవరితరం కాదన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా 23వ –మహాసభలు శనివారం మధిర నియోజకవర్గ కేంద్రంలోని పోటు ప్రసాద్ నగర్ (రెడ్డి గార్డెన్స్) లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభలకు ముందు పార్టీ పతాకాన్ని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు –ఎగురవేశారు. మృతవీరుల స్మారక స్థూపాన్ని రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ బిజేపి నేతలు మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రశ్నించే వారిని లేకుండా చేయాలని చూస్తున్నారని, ఈ క్రమంలోనే మావోయిస్టులను తుదముట్టిస్తామని అమితా లాంటివారు ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. ప్రజలపక్షాన పనిచేసే కమ్యూనిస్టులను లేకుండా చేయడం ఎవరి తరం కాదని, కమ్యూనిస్టు సిద్ధాంతం –విశ్వవ్యాపితమైన సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కారల్ మార్క్స్ ఆయనకు సహకరించిన ఎంగిల్స్ అమలు చేసిన లెనిన్ ప్రపంచ –మానవాళికి కొత్త వెలుగులునిచ్చారన్నారు. సమాజహితం కోరే కమ్యూనిస్టుల అవసరం పెరుగుతోందని ఆయన తెలిపారు. ప్రపంచంలో సగం జనాభా కమ్యూనిస్టుల పాలనలోనే ఉన్నారని, దామాషా పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తే భారత దేశంలో కూడా ఘననీయమైన స్థానాలు దక్కుతాయని ఆయన తెలిపారు. బూర్జువా పార్టీల అంతిమ లక్ష్యం అధికారమేనని, కమ్యూనిస్టులకు మాత్రం ప్రజాభ్యుదయం సమాజమార్పు, ఆర్థిక అసమానతలులేని సమాజ నిర్మాణమే లక్ష్యం అన్నారు. –దోపిడీకి వ్యతిరేకంగా పురుడుపోసుకున్న కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే అనేక చట్టాలు రూపొందాయని, సంక్షేమం అమలవుతోందని, ఇప్పుడు బిజేపి ఆ చట్టాలను రద్దు చేసేందుకు ప్రయత్నిస్తుందని కూనంనేని తెలిపారు. ప్రజలపక్షాన కమ్యూనిస్టులు బహుముఖ పోరాటాలకు సిద్ధం కావాలని మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐఖ్యం కావాలని పిలుపునిచ్చారు. అప్పులున్నాయని రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు చేసేందుకు జాప్యం చేస్తే సిపిఐ పోరుబాట పట్టక "తప్పదని ఆయన హెచ్చరించారు. మాజీ భారతప్రధాని మన్మోహన్ సింగ్ మాదిరి అప్పుల నుంచి బయటబడే మార్గాలను –అన్వేషించాని, సంక్షేమం,




అభివృద్ధి విషయంలో నానిచివేత దోరణి మానుకోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో తమ బలానికి అనుగుణంగా పొత్తులు కుదిరితే కలిసిపోటీ చేస్తామని, లేదంటే ఒటరిపోరుతో తమ సత్తా చాటుతామన్నారు. పార్టీ సభల్లో –విప్లవ కార్యచరణతో ముందుకుసాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటమి తర్వాత కొందరు నాయకులు వేరుదారులు –వెతుక్కుంటారని, అదే దారిలో బిఆర్ఎస్ కవిత పయణిస్తోందని ఆయన తెలిపారు. ప్రజల మధ్య ఉండే కమ్యూనిస్టుల –అవసరం పెరుగుతోందని, అందుకు అనుగుణంగా ప్రజల పక్షాన నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చారిత్రిక పోరాటాలు సిపిఐ సొంతం: నెల్లికంటి

పార్టీ నేతృత్వంవహించిందని ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా ఉద్యమ కేంద్రంగా భాసిల్లిందని సిపిఐ రాష్ట్ర నాయకులు, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం తెలిపారు. సిపిఐ మహాసభల్లో ఆయన మాట్లాడుతూ నాడు సంపూర్ణ స్వాంత్ర్యానికి కమ్యూనిస్టులే పిలుపునిచ్చారని, ఆ నాటి నుండి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతునిచ్చిన జాతీయ పార్టీగా సిపిఐ ఖ్యాతి గడించిందన్నారు. వందేళ్లలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహించామని, సుదీర్ఘ పోరాటాలు కమ్యూనిస్టు పార్టీని చిరస్థాయిగా నిలిపాయని ఆయన తెలిపారు. సంస్థాగత నిర్మాణంలో భాగంగా మాహసభలను నిర్వహించుకుంటున్నామని, ఈ సభల్లో భవిష్యత్ కార్యక్రమాలపై విస్తృత చర్చ జరగాలని ఆయన కోరారు. బిజేపి రామ జంపం చేస్తోందని, కానీ అయోధ్యలో ప్రజలు బిజేపిని ఓడించారని గుర్తు చేశారు. నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఈనెల 9న జరిగిన సార్వత్రిక -సమ్మెకు అపూర్వ మద్దతు లభించిందన్నారు. నూతన సాగు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలకు బిజేపి తలవంచక తప్పదలేదని ఆయన తెలిపారు. లౌకికవాదనం, సోషలిస్టు మొదలైన పదాలను రాజ్యాంగం నుండి తొలగించేందుకు బిజేపి కుట్ర చేస్తోందన్నారు. ఆ కుట్రలు, మతోన్మాదం, కార్పోరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని నెల్లికంటి పిలుపునిచ్చారు. కమ్యూనిస్టుల పోరాటాలు మాత్రమే ప్రజలకు హక్కులు సాధించి పెడతాయని ఆయన స్పష్టం చేశారు. జమ్ముల జితేందర్ రెడ్డి, మందడపు రాణి, అజ్మీరా రామ్మూర్తి, దొండపాటి రమేష్, మేకల శ్రీనివాసరావు, ఎంగల ఆనందరావు అధ్యక్ష వర్గంగావ్యవహరించిన ఈ మహాసభలో సిపేట జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, షాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రా బాబు, ఎస్ కే జానిమియా ఏపూరి లతాదేవి కొండపర్తి గోవిందరావు సిద్దినేని కర్ణకుమార్ ఆహ్వానసంఘం బాధ్యులు కర్నాటి రాంమోహన్ రావు బెజవాడ రవిబాబు యం ఎ రహీమ్ పూట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సిపిఐ మహాసభలు






**మధిర , మహా:** సిపిఐ ఖమ్మం జిల్లా 23వ మహాసభలు శనివారం పోటుప్రసాద్ నగర్(రెడ్డి గార్డెన్స్) లో ఘనంగా ప్రారంభమయ్యాయి. 20 మండలాలతో పాటు ఖమ్మం నగరం, మూడు మున్సిపాలిటీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 600 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ప్రతినిధులంతా ఎర్రచొక్కాలు, ఎర్ర చీరలు –ధరించి రావడంతో మహాసభ ప్రాంగణం అరుణ వర్ణాన్ని పులుముకుంది. ఉ.8 గం. నుండే ప్రతినిధుల –నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. మహాసభలో ప్రారంభ సూచికగా సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్సి పువ్వాడ నాగేశ్వరరావు అరుణపతాకాన్ని ఆవిష్కరించగా, అమరవీరుల స్మారక జ్యోతిని –మహ్మద్ మౌలాన జోహార్ జోహార్ అనే నినాదాల నడుమ ప్రారంభించారు. గత మహాసభలు జరిగిన వైరా నుండి అఖిలభారత యువజన సమాఖ్య కార్యకర్తలు అమర జ్యోతిని తీసుకురాగా, సిపిఐ నాయకులు ఆ జ్యోతి ని అందుకున్నారు. మహాసభల ప్రారంభం కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, ఎంఎల్సి నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా తదితరులు పాల్గొనగా, సంతాప తీర్మాణాన్ని సిద్దినేని కరుణ కుమార్ ప్రవేశపెట్టారు. మహాసభల –ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా వ్యవహరించిన కర్ణాటి రామ్మోహన్ రావు అధ్యక్షోపాన్యాసాన్ని చేశారు. అధ్యక్ష వర్గంగా జమ్ముల జితేంధర్ రెడ్డి, మందడపు రాణి, అజ్మీరా రామ్మూర్తి, దొండపాటి రమేష్, మేకల శ్రీనివాసరావు, ఎంగల ఆనందరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘ అధ్యక్ష కార్యదర్శులు కర్ణాటి రామ్మోహన్ రావు, కార్యదర్శి బెజవాడ రవి, బాధ్యులు ఊట్ల కొండలరావు, ఎంఎ రహీం పాల్గొన్నారు.

# ఖమ్మం లో విద్యార్థుల హక్కుల కోసం గళం




**ఖమ్మం అర్బన్, మహా:** జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం పట్టణంలో భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు, హాస్టళ్లకు సొంత భవనాల నిర్మాణం, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదల, ఖమ్మంలో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి డిమాండ్లతో విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి అమరవీరుల స్థూపం వరకు సాగింది. అనంతరం జరిగిన విద్యార్థి సభకు పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు మందా సురేష్ అధ్యక్షత వహించారు. ఈ సభలో పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎన్. సుమంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా విద్యారంగ సమస్యలపై పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. వసతిగృహాలు శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు ప్రమాదంలో ఉన్నారని, తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల, జిల్లా నాయకులు బి. రాము, జంపన్న, రాకేష్, చరణ్, వికాస్, యాలాద్రి, జగదీష్, వీరబాబు, నర్మదా, మన్విత, ప్రవళిక, ఎస్.కె. సానియా, ఉపేందర్, రోహిత్, సాయి తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో

# వ్యాస రచన పోటీ



**ఖమ్మం సిటీ, మహా:** 100 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా, కమిషనర్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరపాలక సంస్థ విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. డివిజన్ నెం.16 పరిధిలోని తెలంగాణ మైనారిటీ స్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో “ఘన వ్యర్థాల నిర్వహణ”, “ప్లాస్టిక్ నిషేధం”, “పర్యావరణ మార్పులు” వంటి అంశాలపై విద్యార్థులు వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. విద్యార్థులు తమ ఆలోచనలను ప్రతిభగా రాస్తూ పర్యావరణ సంరక్షణపై చక్కటి అవగాహన చూపించారు. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

## అసిస్టెంట్ వంట కుక్ పోస్ట్‌కు దరఖాస్తు ఆహ్వానం

**కామేపల్లి జూలై19 మహా:** కామేపల్లి మండల పరిధిలోని పాత లింగాల గ్రామంలో కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్ట్ కు దర ఖాస్తూ చేసుకోవాలని మండల విద్యాధికారి వెంకట్ అన్నారు శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలియపరుస్తూ మండల పరిధిలోని స్థానిక మహిళలై ఉండాలని తెలిపారు, దరఖాస్తుదారులు ఏడవ తరగతి లోపు విద్య అభ్యసించి కుల ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తులను ఈ నెల 22 వరకు పాత లింగాల గ్రామంలో గల కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల లో దరఖాస్తులను సమర్పించగలరని తెలిపారు.

## ఖమ్మం గోడౌన్‌లపై ఆకస్మిక తనిఖీ



**ఖమ్మం అర్బన్, మహా:** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లాలోని పలు గోడౌన్‌లను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిల్వల పరిస్థితులు, కెమికల్స్ వినియోగం, ఉద్యోగుల పనితీరు వంటి అంశాలపై ఆయన సీరియస్‌గా స్పందించారు. నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాలేరు నియోజకవర్గంలోని పెద్దతండ గ్రామంలోని గిడ్డంగుల సంస్థ గోడౌన్‌ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10.40 గంటలకు కూడా ఉద్యోగులు విధులకు హాజరుకాలేదని గుర్తించిన ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఉద్యోగులపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనిపై నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**ఖమ్మం అర్బన్, మహా:** ఖమ్మం నగరంలోని 11వ డివిజన్ వరదయ్య నగర్ లో శనివారం లయన్స్ క్లబ్ ఖమ్మం ఆధ్వర్యంలో నిరుపేదలకు, కష్టజీవులకు, శ్రామికులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కే జగదీష్ బాబు, జోన్ చైర్మన్ డాక్టర్ బి.ఎస్.రావు, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దుర్గా నాగేశ్వరరావు, ట్రెజరర్ కృష్ణమూర్తి, లయన్ కొంకిమళ్ల విశ్వేశ్వరరావు, డాక్టర్ డి పి సి రావు, వి వెంకయ్య, వి హనుమంతరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ కే జగదీష్ బాబు, డా.బీఎస్ రావు తదితర ప్రముఖులు మాట్లాడుతూ.... అన్నదానం మహాదానం అన్నారు. సమాజంలో అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నారు. డివిజన్లోని పలువురు పాల్గొన్నారు.

# బోనమెత్తిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు



### ఘనంగా బోనాల సంబురాలు... బోనాలతోఅమ్మవారు,పోతురాజులు వేషధారణతో కనువిందు... నేత్రపర్వంగా బోనాలతో ఊరేగింపు...



**ఖమ్మం అర్బన్, మహా:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల వేడు కలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం నేత్ర పర్వంగా హోరెత్తాయి. బోనంను సంప్రదాయకరంగా తయారు చేసి, బోనాలతో పాఠశాల విద్యార్థులు అమ్మవారికి పూజలు చేశారు. అమ్మవారి,పోతురాజు వేషధారణలతో విద్యార్థులు కనువిందు చేశారు. విద్యార్థులు విద్యార్థినిలు చీరకట్టు సాంప్రదాయ దుస్తులలో బోనాల సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ తమ ఇండ్లలలో బోనాలు తయారు చేసుకొని వచ్చిన విద్యార్థినిలు పురవీధుల్లో సాంప్రదాయ నృత్యాలతో ఊరేగింపు నిర్వహిం చారు. అమ్మవారి వేషధారణలతో, పోతురాజు వేషధారణలతో విద్యార్థినీ విద్యార్థులు ఈ ఊరేగింపులో అగ్ర భాగాన ఉండి కనువిందు చేశారు. అనంతరం బోనాలను సమీప అమ్మవారి ఆలయంలో మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు విశిష్టమైన స్థానంతో పాటు కట్టు, బొట్టు, ఆచార వ్యవహా రాలతో మహోన్నత స్థానం ఉందన్నారు. మారు మూల పల్లె నుంచి నగరం వరకు బోనాల సంబురాలు అంతట హోరు ఎత్తుతున్నాయని తెలిపారు. ఆషాడ మాసం, శ్రావణ మాసాలలో తెలంగాణ అంతట బోనాల సంబు రాలతో మురిసిపోతున్నాయని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులలో బోనాల విశిష్టతను తెలియజేసేందుకు పాఠశాలలో ప్రతి సంవత్సరం బోనాల సంబురాలని జరుపుతున్నామని వివరిం చారు. పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





05
FOLLOW: @ANNTELUGU
20-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# రేడియో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలతో కలెక్టర్ జితేష్

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 19 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్న ఆలోచనతో, ప్రజలతో నేరుగా పరస్పర చర్య కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటలకు ఆల్ ఇండియా రేడియో కొత్తగూడెం కేంద్రం ద్వారా అభివృద్ధి పథంలో భద్రాద్రి కొత్తగూడెం అనే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలకు లైవ్ ఫోన్ కాల్‌ల ద్వారా కలెక్టర్‌తో నేరుగా మాట్లాడే అవకాశాన్ని కల్పించడంతో, వివిధ మండలాల నుంచి ఎన్నో ప్రశ్నలు, అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు . ప్రజలు ఆరోగ్యం, విద్య, గ్రామీణ రహదారులు, తాగునీటి సమస్యలు, రేషన్ కార్డుల జారీ, పెన్షన్ జాప్యం, వ్యవసాయ సవాళ్లు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వంటి కీలక అంశాలను ప్రస్తావించారు. జిల్లా కలెక్టర్ ప్రతి అంశాన్ని ఆసక్తిగా వినడంతోపాటు, సమస్యలపై తక్షణ స్పందన ఇచ్చారు. కొన్ని సమస్యల పరిష్కారానికి సంబంధించి సంబంధిత శాఖలకు తక్షణం సూచనలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ..., ప్రతి ఒక్కరి అభిప్రాయం ఎంతో విలువైనది. ప్రజల అభ్యర్థనలు, సమస్యలు పాలనకు మార్గదర్శకంగా పనిచేస్తాయి అన్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడే ఈ తరహా కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తాం అని తెలిపారు.అలాగే, వ్యవసాయం వృత్తం కాదని, అది జీవనాధారం అని కలెక్టర్ స్పష్టం చేశారు. యువత అందరూ ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా ఉన్న భూములను సద్వినియోగం చేసుకుంటూ ఆయిల్ ఫామ్, మునగ సాగు, చేపల పెంపకం వంటి ఆధునిక వ్యవసాయ మోడళ్ల ద్వారా యువత ఆర్థికంగా ఎదగాలి అన్నారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలన్నారు.జిల్లాలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలియజేస్తూ, ప్రతి పౌరుడు జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యుడిగా ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ హెడ్ కోలిపాక శంకర్ రావు,సిబ్బంది ప్రభాకర్, ఆనంద్,సుమన్,కోటేశ్వర రావు, కట్ట రామకృష్ణ,శ్రీనివాస్ మరియు మహిళా రేడియో జాకీ లు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలకు బ్రేక్ వేయండి!

**ఖమ్మం, మహా:** వర్షాకాలం మొదలైన దశలో ఎల్లప్పుడూ ఎదురయ్యే ప్రధాన సమస్యల్లో విద్యుత్ ప్రమాదాలే ముందుంటాయి. విద్యుత్ తీగలు తెగిపడటం, ట్రాన్స్ఫార్మర్లు తక్కువ ఎత్తులో ఉండటం, వంగిన విద్యుత్ స్తంభాలు, రహదారులపై గుండా పోయే తీగల వల్ల ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ వ్యవస్థల సమాచారం వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాస చారి విజ్ఞప్తి చేశారు."జీరో ఆక్సిడెంట్" లక్ష్యంగా తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ముందుకు సాగుతోందని, ప్రజల సహకారంతోనే విద్యుత్ ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో లైన్ మెన్లకు, మండల స్థాయిలో అసిస్టెంట్ ఇంజనీర్ (ఆపరేషన్)లకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.



# రూ.26 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం సిటీ, మహా:** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 26 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 80 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక శ్రద్ధతో వేగవంతంగా చెక్కులు మంజూరవుతున్నాయని అన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని చెప్పారు. అర్హులంతా సీఎంఆర్ఎఫ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పరికపల్లి శ్రీను, కాంపాటి వెంకన్న, ఎయిర్ టెల్ నరసింహారావు, షేక్. మాజీద్, మెండే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# బంక్ నిర్మాణానికి అనుమతులున్నాయా సారూ?

**దమ్మపేట ,జూలై 19 మహా :** దమ్మపేట మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రైవేట్ వ్యక్తులకు బంక్ నిర్మాణ పనులను చేసుకోవచ్చునని అనుమతులు ఏవిధంగా ఇచ్చారో తెలియజేయాలని కోరుతూ స్థానిక యువత ఆధ్వర్యంలో యంపిడివో రవీంద్ర రెడ్డికి శనివారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు యువత మాట్లాడుతూ ఓ ప్రైవేట్ కాంట్రాక్టు దళారీకి కార్పొరేషన్ విభాగంలో పెట్రోలుబంక్ నిర్మాణ పనులను చేసేందుకు అనుమతులు ఎలా ఇచ్చారో తెలపాలని వినతిపత్రం లో కోరారు. గ్రామ పంచాయతీ పరిధిలో నివాసాలు ,కర్మాగారాలు , మినీ ఇండస్ట్రీలు , ఫిల్లింగ్ కేంద్రాలు వంటివి నిర్మాణం చేయాలంటే ముఖ్యంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి చేత మంజూరు చేయబడిన అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాల్సి ఉంటుంది. అట్టి అనుమతులు గ్రామ సభల తీర్మానం మేరకు అందరి ఆమోదంతో నిర్ణయం చేయాల్సి ఉంది. నేటికి పంచాయతీ వ్యవస్థలో పరిపాలనాధికారులు లేక 20 నెలలు గడుస్తున్నట్లు సమాచారం. ఈ కాలపరిమితి లో అనుమతులు ఇచ్చి ఉంటే పంచాయతీ కార్యదర్శి అందుకు ముఖ్య బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఒక వేళ పాలనా అధికారులు ప్రజా ప్రతినిధులు ఉన్న కాలంలో గనుక అనుమతులు ఇచ్చి ఉంటే ఆనాటి సర్పంచ్ ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదంలో పూర్తి స్థాయిలో క్లారిటీ లేకపోవడంతో అయోమయంలో అధికారులు ,గ్రామస్తులు ఉన్నరనడంలో అతిశయోక్తి లేదనిపిస్తుంది. ఈ నేపథ్యంలో 20 వ రోజు కు చేరుకున్న రిలే నిరాహారదీక్ష ఒక వైపు కొనసాగు తుండగా ,మరొక వైపు బంక్ నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయి. వీటిపై స్పష్టమైన నిర్ణయం చేసేదెవరు...? తుది తీర్పు ఇచ్చే దెవరు..? ప్రయాణీకులకు జరిగే న్యాయం గురించి తెలిపేదెవరు..? స్థానికులు సందిగ్ధంలో పడ్డారు. చూద్దాం... చివరకు ఏం జరుగుతుందో....



# వైన్స్ షాపులలో దొరకని మద్యం బెల్ట్ షాపులలో లభ్యం

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 19(మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో వైన్స్ షాపులలో దొరకని మద్యం బెల్టు షాపులలో అధిక ధరలకు విక్రయిస్తున్నా, జిల్లాలో 13 బార్ షాపులకు అనుమతులు ఉన్నా, అనుమతులు లేని బార్ షాపులు అత్యధికంగా ఉన్నాయి, వీటిలో ఇష్టారాజ్యంగా అధిక ధరలకు మద్యం అమ్మకం , నకిలీ మద్యం పారుతున్నా, సిండికేట్ దళారులు ఇచ్చే ముడుపులకు ఆశపడి, వారికి సహకరిస్తున్న జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి యస్.జానయ్య మరియు ఆశాఖ సిబ్బంది అవినీతి, అక్రమాలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, సమగ్ర విచారణ జరిపించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షులు, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక. రాష్ట్ర కోఆర్డినేటర్ రాజేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాత్రి ఏ సమయంలో నైనా జిల్లాలో హైవేల ప్రక్కన్న అనుమతులు లేనప్పటికీ దాబాల మాటున బెల్ట్ షాపులను నిర్వహిస్తూ మద్యానికి బానిసలైన యువకులు మద్యం మత్తులో అనేక గొడవలు, హత్యలు, యాక్సిడెంట్ లు మొదలైనవి జరగడానికి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రధాన కారణమని ఆరోపించారు.

# వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం...!

**నేలకొండపల్లి, జూలై 19 మహా:** స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యుల నిర్లక్ష్యం... బాధితులు–ఆందోళన...జిల్లా అధికారుల ఆరా... బాధ్యులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ హస్పిటల్ కు ఎ శుక్రవారం రాత్రి సింగారెడ్డిపాలెం, అమ్మగూడెం, నేలకొండపల్లి గ్రామాలకు చెందిన వివిధ బాధితులు వైద్యం కోసం కుటుంబ సభ్యులతో వచ్చారు. రాత్రి సమయంలో డ్యూటీలో ఉన్న వైద్యుడు, మరియు సిబ్బంది సకాలంలో స్పందించకుండా... నిర్లక్ష్య దోరణిగా –వ్యవహరించారు. అంతే కాకుండా ఖమ్మం తీసుకెళ్లండి అంటూ..ఉచిత ' సలహా అందించారు. దీంతో బాధితులు సదరు వైద్యాధికారి తో బాధితులు కుటుంబ సభ్యులు ఆందోళన కు దిగారు.. విషయం తెలుసుకున్న స్థానికులు హాస్పిటల్ కు పెద్ద సంఖ్యలో వచ్చారు. సాయంత్రం ఐదు గంటల దాటితే అందుబాటులో ఉండటం లేదని వైద్యుల పై మండిపడ్డారు. వైద్య సేవలు అందించటంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సింగారెడ్డిపాలెం కు చెందిన ఓ చిన్నారి ని ముట్టుకోకుండానే ఖమ్మం తీసుకెళ్లాలని సూచించటంతో తల్లిదండ్రులు వైద్యుడు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరియు సిబ్బంది సకాలంలో స్పందించకుండా... నిర్లక్ష్య దోరణిగా వ్యవహరించారు. అంతే కాకుండా ఖమ్మం తీసుకెళ్లండి అంటూ..ఉచిత సలహా అందించారు. దీంతో బాధితులు సదరు వైద్యాధికారి తో బాధితులు కుటుంబ సభ్యులు ఆందోళన కు దిగారు.. విషయం తెలుసుకున్న స్థానికులు హాస్పిటల్ కు పెద్ద సంఖ్యలో వచ్చారు. సాయంత్రం ఐదు గంటల దాటితే అందుబాటులో ఉండటం లేదని వైద్యుల పై మండిపడ్డారు.



## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది చదివే

**ముదిగొండ జూలై 19 మహా:** విద్యార్థిని,విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేది చదువు మాత్రమేనని ఫార్మర్,కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ కడారి వీరారెడ్డి అన్నారు.ప్రతి ఏడాదిలో స్కాలర్షిప్ల పంపిణీలో భాగంగా ఆవుల అమ్మిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా బాణా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గండ్లూరి కిషన్ రావు కళావేదికలో 10,ఇంటర్మీడియట్, డిగ్రీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన మండలంలోని 15 పాఠశాలలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్లను చెక్కులు 89 మందికి రూ 11 లక్షల శనివారం ఆయన అందజేశారు.ఈసందర్భంగా బాణా ఫౌండేషన్ చైర్మన్ ఆవుల భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో కడారి వీరారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.చదువు అనే సముద్రంలో విద్యార్థులు ఈది ఆణిముత్యాలుగా తయారు కావాలన్నారు.ఉపాధ్యాయులు విద్యలో రాణించే వారిని ప్రోత్సహిస్తూ,చదువులో వెనకబడిన వారిని పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఈకార్యక్రమంలో తాహశీల్దార్ కొక్కుల సునీత ఎలిజిబెత్,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇవి రామిరెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల రమలక్ష్మారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ లు పంద్రకొల రాంబాబు,చింతకాయల రామారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## హామీల అమలు మరిచిన ప్రభుత్వం

**కారేపల్లి, మహా :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచి అంతా చేశామని చెప్పుకుంటుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. శనివారం కారేపల్లి మండలం బక్కులతండాలో వ్యవసాయ కార్మికలతో జనరల్ బాడీసమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ. 12వేలు, మహాలక్ష్మి పథకంలో మహిళలకు రూ.2500 ఊసే ఎత్తటం లేదని పెన్షన్ల పెంపు పై ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు లేదన్నారు. రైతులకు సైతం రూ. 2లక్షల రుణమాఫీ అంటూ సగం మందికే ఇచ్చి పూర్తి అయ్యాయని పేర్కొనటం రైతులను మోసగించటమేనన్నారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు బానోత్ శ్రీను, అజ్మీర వినోద్, మాలోత్ బాలు, మురావేస్తి వాంకుడోత్ పిచ్చమ్మ, శాంతి, లాలమ్మ, బంగారి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సర్దుబాటులో ఎలాంటి పైరవీలకు తావులేదు

**నేలకొండపల్లి, జులై 19 మహా:** జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు లో ఎలాంటి పైరవీలకు తావులేదని జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ పేర్కొన్నారు. మండలం లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఏఐ విద్య ను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు అంతా పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ అమోదంతోనే జరుగుతాయని అన్నారు. స్థానిక మండలం లేదా పక్క మండలం మొత్తం మీద - నియోజకవర్గం పరిధిలోనే సర్దుబాటు చేసే విధంగా కార్యచరణ ను సిద్ధ చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా డిప్యూటేషన్ లో కూడ రికమండేషన్లు ఉండవని అన్నారు. నిబంధనలు ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వ గైడెన్స్ ప్రకారమే చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏఐ విద్య కు 165 పాఠశాలలను ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది 40 పాఠశాలలో జీరో నమోదు ఉన్నట్లు తెలిపారు. ఖమ్మం పువ్వాడ ఉదయ్నగర్ లో కొత్తగా ఈ ఏడాది పాఠశాల ను ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 15 పాఠశాలలను మూతపడ్డ వాటిని తిరిగి పున ప్రారంభించినట్లు తెలిపారు. పదో తరగతి లో ప్రత్యేక తరగతులు ప్రారంభించినట్లు తెలిపారు. 66 పాఠశాలలో పదో తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించామని పేర్కొన్నారు. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయుల తో పాటు, మండల స్థాయి లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం చేయనున్నట్లు తెలిపారు.



# కేటీఆర్ వ్యాఖ్యలను తిప్పి కొట్టిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, జూలై 19: మహా:** శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, శివ వేణుల ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 9 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవటంతో జీర్ణించుకోలేని తండ్రి, కొడుకులు ముఖ్యమంత్రి, మంత్రులపై అర్థంలేని ఆరోపణలు ,చవకబారు విమర్శలు చేయడం వారి ఓర్వలేని తనానికి నిదర్శనమని, ఏ మొహం పెట్టుకొని ఖమ్మం జిల్లా కి వచ్చావని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా అభివృద్ధిని సర్వనాశనం చేసిన మీకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చిన తీర్పు సరిపోలేదా అన్నారు.హామీల గురించి మాట్లాడేది మీరా కేసిఆర్,కేటిఆర్ అంటూ మండిపడ్డారు. దళిత ముఖ్యమంత్రి, దళిత బంధు, బీసీ బంధు, ఇంటికొక ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి, పూర్తిస్థాయిలో రుణమాఫీ ఎక్కడ అంటూ ప్రశ్నించారు.మీరిచ్చిన హామీలు చెప్పుకుంటూ పోతే పుస్తకాలు రాయొచ్చని, హామీల అమలు చెయ్యని మీకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు.మహిళల ను అవమానపరుస్తూ, హేళన చేస్తూ మీరు చేసిన కామెంట్స్ని ఒక మహిళగా ఖండిస్తున్నా న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నోటికి



వచ్చినట్టు తిడుతున్నావ్, మీ దిగజారుడు రాజకీయాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసని, రేవంత్ రెడ్డి మాట నీ నోటి వెంట మరొక్క సారి వస్తే మా ఖమ్మం జిల్లా కార్యకర్తలే నిన్ను తరిమి తరిమి కొడతారన్నారు.మా జిల్లా మంత్రులపై నువ్వు చేసిన కామెంట్స్ సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తు న్నామని. మా జిల్లా మంత్రుల రాజకీయ అనుభవం అంత లేదు నీ వయసని, వారి అనుభవం ముందు నీ అనుభవం దేనికి పనికొస్తుందన్నారు. నీవి పిల్ల చేష్టలని కొట్టిపారేశారు.కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు ఈ తెలంగాణ రాష్ట్రంలో పాదయాత్ర చేసి ప్రతి పేదవాడి కష్టం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రధాన భూమిక పోషించిన ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్కపై నువ్వు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఈ ఉమ్మడి జిల్లాలో చేసిన అభివృద్ధి తెలుసుకోని , చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, పింగుల శామ్యూల్, చల్లగుండ్ల కృష్ణయ్య, అలవాల కరుణాకర్, మానుకోట ప్రసాద్, నాగుల్ మీరా, టోపీ శ్రీను, బత్తుల భరత్, విరివాడ అజయ్, అజయ్, ఐ శ్రీను పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటలకు ఎరువుల శాపం

**ఖమ్మం, మహా:** ఖరీఫ్ పంటల సాగు ముమ్మరంగా సాగుతున్న ఈ సమయంలో ఎరువుల కొరత భయంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతుల్లో ఆందోళన నెలకొంది. ప్రతి సంవత్సరం ఈ సమయంలో పోలికకు మించిన డిమాండ్ నమోదవడం సహజమే అయినప్పటికీ, ఈసారి కేంద్రం నుంచి సరఫరాలో అనేక ప్రాక్టికతలు కనిపిస్తున్నాయి. గత మూడేళ్లలో ఎరువుల సరఫరా వ్యవస్థను బలోపేతం చేసినా, ఈ ఏడాది తొలి త్రైమాసికంలో కనిపించిన గడ్డు స్థితి వ్యవసాయ రంగాన్ని కలవరపెడుతోంది. తాజాగా కేంద్ర ఎరువుల శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఏప్రిల్ నుంచి జూలై మధ్యకాలానికి రాష్ట్రానికి సరఫరా చేసిన యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, మోప్, ఎస్ఎస్పీ తదితర ముఖ్య ఎరువుల పరిమాణాలు అవసరాలకు భిన్నంగా ఉన్నాయి. 2025 ఖరీఫ్ సీజన్ కోసం కేంద్రం 23.75 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల ప్రణాళిక రూపొందించినట్టు వెల్లడించింది. ఇందులో యూరియా 9.80 లక్షలు, కాంప్లెక్స్ 7.00 లక్షలు, డీఏపీ 2.40 లక్షలు, ఎస్ఎస్పీ 2.10 లక్షలు, మోప్ 0.45 లక్షలుగా ఉన్నాయి. అయితే అందులో ఇప్పటి వరకు రాష్ట్రానికి చేరిన మొత్తం కేవలం 13.95 లక్షల టన్నులకే పరిమితమైంది. ఇది మొత్తం ప్రణాళికకు సగానికి తక్కువగా ఉండటం గమనార్హం. ప్రధానంగా యూరియాలో భారీ తేడా కనిపిస్తుంది. 6.60 లక్షల టన్నుల ప్రణాళికకు గాను సరఫరా అయినది 3.82 లక్షల టన్నులే. అంటే దాదాపు 2.78 లక్షల టన్నుల వ్యత్యాసం ఉంది. ఇదే తరహాలో డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల్లోనూ తగినంత సరఫరా జరగలేదు.

## పేద మహిళలపై ఫారెస్టు దాడులు బాధాకరం

**కారేపల్లి, మహా :** ప్రభుత్వం పోడుదారుల జోలికి వెళ్లవద్దని చెప్పుతున్నా, పేదలపై ఫారెస్టు దాడులు కొనసాగిస్తూనే ఉందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ మండల కార్యదర్శి వై.ప్రకాశ్ విమర్శించారు. శనివారం కారేపల్లి మండలం పేరుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాణిక్యారం-ఎర్రబోడు మహిళా పోడుదారులపై మగ సిబ్బంది దాడులు దిగటం విచారకరమన్నారు. దీనిపై న్యాయ విచారణచేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్లాంటేషన్ కోసం సాగు చేస్తున్న పోడును ప్రత్యామ్నాయంగా పోడు చూపుతామని హామీ ఇచ్చి ప్లాంటేషన్ చేసిన తర్వాతు దానిని విస్మరించటం తగదన్నారు. ఈకార్యక్రమంలో పీవోడబ్ల్యూ మండల కార్యదర్శి వై.జానకి, ఎన్డీ నాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, కోయల శ్రీను, ఆలెం చంద్రయ్య పాల్గొన్నారు.



# మహిళలను ఆర్థికంగా ఎదుగేందుకు చర్యలు

## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**వైరా, మహా:** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, వైరా మార్కెట్ యార్డ్ లో శనివారం నిర్వహించిన వైరా నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని పథకాలు మహిళల పేరునే అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరంట్, వడ్డీ లేని రుణాలు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, రైతు రుణమాఫీ, రైతు భీమా, రైతు భరోసా, రాజీవ్ ఆరోగ్య శ్రీ తో 10 లక్షల వరకు ఉచిత వైద్యం లాంటి ఎన్ని కార్యక్రమాలు చేపట్టామన్నారు. వైరా నియోజకవర్గంలో 200 కోట్లతో సిమెంట్ రోడ్డులు నిర్మించామన్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా సాగునీరు అందిస్తున్నామన్నారు. రూ. 125 కోట్లతో యంగ్ ఇండియా స్కూళ్ళు, వంద పడకల ఆసుపత్రి లాంటి అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో మహిళల ఆర్థికాభివృద్ధి కి 15 స్త్రీ టీ సెంటర్లు, షీరాక్స్ సెంటర్లు 3, ఆర్టీసీ అద్దె బస్సులు 5, వివిధ రకాల యూనిట్ లు మహిళా సంఘాలకు అందజేశామన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో 702 మహిళా సంఘాలకు 77.05 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 4.83 కోట్ల 26 వేల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామన్నారు. ప్రమాద భీమా క్రింద 60 లక్షలు, 42 లక్షల లోన్ భీమా మంజూరు చేశామన్నారు. నియోజకవర్గ పరిధిలో కొత్తగా 3855 రేషన్ కార్డులు జారీచేసినట్లు, 10882 మంది సభ్యులను కొత్తగా చేర్చడం జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిఆర్డీవో సన్యాసయ్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, అదనపు డిఆర్డీవో జయశ్రీ, వైరా మునిసిపల్ కమీషనర్ వేణు, నియోజకవర్గ తహసీల్దార్ లు, ఎంపిడివో లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పల్లాను పరామర్శించిన దారా

**దమ్మపేట ,జూలై 19 మహా :** జనగామ శాసన సభ్యులు ,బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పల్లా రాజేశ్వరెడ్డిని భద్రాద్రి జిల్లా ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ ప్రశిడెంట్ ,బిఆర్ఎస్ నేత దారా యుగంధర్ శని వారం పరామర్శించారు. హైదరాబాద్ లోని పల్లా నివాసంలో నేరుగా కలిసి ఆరోగ్య క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. కొన్ని. రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పల్లా ను పరామర్శించిన వారిలో దారా సాయికుమార్ ఉన్నారు.



## వీసా గడువు ముగిసినవారి కోసం గాలింపు

**ఖమ్మం, మహా:** శాంతి భద్రతలను దెబ్బతీసేలా వీసా గడువు ముగిసిన విదేశీయుల అక్రమ నివాసం మారుతోంది. నివాస అనుమతుల గడువు ముగిసినా పునఃసమీక్ష లేకుండా మకాం వేసిన విదేశీయుల తీరుతో డ్రగ్స్ రవాణా, సైబర్ నేరాలు పెరిగి, ఆందోళనకర స్థితి నెలకొంది. ముఖ్యంగా నైజీరియన్లు, బంగ్లాదేశీయుల ద్వారా డ్రగ్స్ సరఫరా, చిరు వ్యాపారాల పేరుతో నేరాల బోలెడంత వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మేలుకొన్నది. ఈ సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు జీవో సిద్ధం చేసి, పోలీస్ శాఖను రంగంలోకి దింపింది. ప్రత్యేక బృందాలు, నిఘా టిమ్‌లు, అరెస్టుల తర్వాత డిపోర్ట్ చర్యలతో ప్రభుత్వం చురుగ్గా వ్యవహరిస్తోంది.

## ఏజెన్సీ ఏరియా లో ప్రభుత్వ వైద్యుల సేవలు భేష్

**మహా భద్రాచలం:** ఏజెన్సీ ఏరియాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది క పనితీరు బాగుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పేర్కొన్నారు. శనివారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి ఏజెన్సీ ఏరియాలో వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నడపబడుతున్న సి హెచ్సి ల పనితీరుపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భద్రాచలం,పాల్వంచ, చర్ల, మణుగూరు, ఇల్లందు, బూర్గంపాడు, అశ్వరావుపేట సి హెచ్ సి లలో అన్ని రకాల వైద్య పరీక్షలకు డాక్టర్ల నియామకం జరిగిందని అందులో పనిచేసే డాక్టర్లు, వైద్య సిబ్బంది పనితీరు చాలా బాగుందని, ఏజెన్సీ ఏరియాలో అన్ని వ్యాధులకు సంబంధించిన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య పరీక్షలు చేయడం వలన చాలావరకు గ్రామాలలో వ్యాధుల తీవ్రత తక్కువగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ, ఆర్ ఎం ఓ సంతోష్, నర్సింగ్ పర్యవేక్షకురాలు యశోదా రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బాలో ఇంటర్ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

**కారేపల్లి, మహా :** కారేపల్లి కస్తూర్భాగాంధీ బాలికా విద్యాలయంలో ఇంటర్ లో ఖాళీ సీట్ల భర్తీకి ఈనెల 22న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీసౌజన్య తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ తెలుగు, అంగ్లమాధ్యంలో కలుపుకోని ఎంపీసీలో 8, బైపీసీలో 8 సీట్లు ఖాళీ ఉన్నాయన్నారు. ఈ సీట్ల భర్తీలో తల్లిదండ్రులు లేని వారు, ఒకరే సంరక్షకులు ఉన్నవారు, దివ్యాంగకుటుంబాలకు చెందిన వారు, పేద విద్యార్థులకు ప్రాధాన్య ఇస్తున్నట్లు తెలిపారు. అసక్తికల విద్యార్థులు ఈనెల 22న విద్యాలయం జరుగు స్పాట్ అడ్మిషన్‌కు హాజరుకావాలని సూచించారు.



## కిచిడీలో పురుగులు ప్రత్యక్షం

**మహా భద్రాచలం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ అదీనంలోని గురుకుల బాలికల కళాశాలలో అధికారుల నిర్లక్ష్యం తో 600 మంది విద్యార్థినులు ఆహారం తినకుండా క్లాస్ లకు వెళ్లి నిరసన తెలిపారు. గత మూడు రోజులుగా ఆహారంలో పురుగులు వస్తున్నాయని తెలిపినా ప్రిన్సిపాల్ పట్టించుకోకపోవడంతో శనివారం అల్పాహారం గా తయారు చేసిన కిచిడి తినకుండా నిరసన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం 80 కేజీల కిచిడి విద్యార్థినిల కోసం సిద్ధం చేయగా దానిలో పురుగులు చూసి విద్యార్థినిలు తినకుండా నిరాకరించారు. మూడు రోజులుగా పిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. పిర్యాదు పై వెంటనే స్పందించాల్సిన ప్రిన్సిపాల్ స్పందించకుండా నిర్లక్ష్యం గా వ్యవహరించడం పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి ఉన్న హెడ్ క్వార్టర్స్ లో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం విస్మయానికి గురించేస్తుంది. ఇది ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమా... లేక సిబ్బంది నిర్లక్ష్యమా..? గిరిజన పిల్లలే కదా ఏది పెట్టినా.. తింటారులే అనే కాన్ఫిడెన్స్ నో అధికారులే నిగ్గు తెల్చాలి. ఇదిలా ఉండగా.. పురుగులు ఉన్న మాట వాస్తవమేనని, జి సి సి నుండి వచ్చిన బియ్యాన్ని వెనక్కి పంపామని ప్రిన్సిపాల్ పేర్కొనడం విడ్డురంగా ఉంది. ఐ టి డి ఏ లో గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారి డి డి ఉన్నా... నిరంతర పర్యవేక్షణ లోపం వలెనే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.



## గిరిజన మ్యూజియం అద్భుతం

**మహా భద్రాచలం:** పాత తరం గిరిజన సంస్కృతి వారి కట్టుబాట్లు నేటి బాలబాలికలు తెలుసుకొని ఆచరించే విధంగా మ్యూజియం రూపొందించడం చాలా సంతోషంగా ఉందని మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ను అభినందిస్తున్నట్లుగిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల మరియు పి ఎం హెచ్ హాస్టల్ హెచ్ఎం సావిత్రి అన్నారు. శనివారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు 425 మందితోపాటు 20 మంది ఉపాధ్యాయులు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల కళాఖండాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, సరిత,పిడి వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు మ్యూజియం నిర్వహకులు మాధవి మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆశ్రమ పాఠశాలకు ఎల్ఈడీ ప్రొజెక్టర్ వితరణ



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల కు బ్యాంకు ఆఫ్ బరోడా మేనేజర్ దారావత్ నరేష్ ఎల్ఈడీ ప్రొజెక్టర్‌ను వితరణ చేశారు. ట్రైబల్ వెల్ఫేర్ తెలంగాణ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ.10వేల విలువైన ఎల్ఈడీ ప్రొజెక్టర్‌ను పాఠశాలకు అందజేశారు. గిరిజన బిడ్డల విద్యాభివృద్ధికి వితరణ చేయటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కానిస్టేబుల్ కొర్ర కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు నరేష్, కిరణ్, బీ.రాందాస్ పాల్గొన్నారు.

## లిటిల్ ఇండియన్ స్కూల్లో బోనాల పండుగ



**ముదిగొండ జులై 19 మహా:** మండల కేంద్ర మైన ముదిగొండ లిటిల్ ఇండియన్స్ పాఠశాలలో కరస్పాండెంట్ పొదిల శివకృష్ణ ఆధ్వర్యంలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పాఠశాల పిల్లలచే బోనాల వేషధారణలో బోనాలు ఎత్తి పూజలు చేశారు.పాఠశాల విద్యార్థుల బోనాల వేషం చూడ ముచ్చటగా ఉండి అబ్బురపరిచింది. ఈకార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయనిలు పాఠశాల పిల్లలు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**మధిర, మహా:** వైరా పట్టణంలో ఈ నెల 24న జరగబోయే టియు డబ్ల్యూజె ఐజెయు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు కోరారు. శనివారం స్థానిక రెడ్డి గార్డెన్ లో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజె ఐజేయు ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేసి జర్నలిస్టుల హక్కులను సాధించామని ఆయన గుర్తు చేశారు. టియు డబ్ల్యూజె పోరాటాల ఫలితంగానే గ్రామీణ ప్రాంత విలేకరులకు అక్రిడేషన్ వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలో జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాగి బాలస్వామి, టి కె ప్రసన్నన్, కాకరపర్తి శ్రీనివాసరావు, మధు, రమేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



**చింతకాని, మహా:** చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు క్షయ వ్యాధిగ్రస్తులకు ఎలమద్ది ఆస్పటల్ వారి సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతకాని మండలం నందు ఉన్నా 18 మంది ఉన్న క్షయ వ్యాధిగ్రస్తులకు మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు .వైద్యాధికారి మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు ఇది అంటువ్యాధి కావున జాగ్రత్తగా ముక్కుకు రుమాలు గాని కర్చీఫ్ గాని చుట్టుకొని మరియుఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేయటం గాని చేయరాదు అదేవిధంగా ఇచ్చిన మందుల్ని క్రమం తప్పకుండా వాడుకోమని సూచించినారు. ముఖ్యంగా ఈ వ్యాధిని ఇతరులకు ప్రక్కవాలకి అంటుకోకుండా జాగ్రత్తగా ఉండవలెనని సూచించినారు. అదేవిధంగా ఇచ్చిన న్యూట్రిషన్ కిట్లను మంచిగా వినియోగించు కొని ఆరోగ్యకరంగా ఉండవలెనని సూచించినారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వీరేందర్ సూపర్వైజర్ కృష్ణారావు మరియు టీబీ సూపర్వైజర్ ఇమామ్ మరియు ఎల్లి సైదులు ఫార్మసిస్ట్ ఆయుష్ శ్రీనివాస్ స్టాఫ్ నర్స్ సుమలత ఆశ ఉమా మొదలైన వారు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**దమ్మపేట ,జులై 19 మహా :** మండలం పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ మంజూరు చేయించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ యువత ఆధ్వర్యంలో శనివారం అందించారు. ఇటీవల ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో మొద్దులగూడెం యువత లబ్దిదారులకు అందించారు.

## పాల్వంచ డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం, జులై 19 (మహా):** ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ ఆర్. సతీష్ కుమార్, పాల్వంచ సీఐ సతీష్, అశ్వరావుపేట సీఐ నాగరాజు రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు. సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.శఅనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి,కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు.

## ఎస్ ఆర్‌కేటి స్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాలు

**కొత్తగూడెం జులై 20 ( మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మేధర బస్తి ఎస్ ఆర్ కె టి స్కూల్ లో ఘనంగా ఆషాడ బోనాల. సంబరాలు నిర్వహించారు. చిన్నతనం నుండే విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే ఉద్దేశంతో మేదర బస్తి ఎస్సార్ కే టి స్కూల్లో చిన్నారులచే దుర్గమ్మ తల్లికి ఆషాడ మాస బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఎల్కేజీ ,యూకేజీ మొదలు ప్రీమియం తరగతుల విద్యార్థులు తాము ఆరోగ్యంగా ఉండాలి,చదువులు బాగా రావాలని అమ్మ వారికి బోనమెత్తారు.మట్టి కుండల్లో నైవేద్యాన్ని ఉంచి, పసుపు కుంకుమ వేపాకులతో అలంకరించారు .ఎంతో ఉత్సాహంగా భక్తి శ్రద్దలతో అమ్మలను గన్న అమ్మ శ్రీ దుర్గమ్మవారికి బోనాలను సమర్పించారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా ఐదు రోజుల కార్యాచరణ పాటించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జులై 19 (మహా):** స్వచ్ఛ సర్వేక్షణ్ – 2025 లో భాగంగా గ్రామాల పరిశుభ్రతను పెంపొందించేందుకు ఐదు రోజుల కార్యాచరణను అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఆయన స్వచ్ఛ సర్వేక్షణ్ పై టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో స్వచ్ఛత పెంపొందించేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం కింద ప్రతి వారం ఐదు రోజుల కార్యాచరణను పాటించాలని సూచించారు. సోమవారం రోజున బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు వంటి ఖాళీ ప్రదేశాల్లోని పిచ్చి మొక్కలను తొలగించి, వాటి స్థానంలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలను నాటాలని ఆదేశించారు.

## ఆ ఆహారాన్ని విద్యార్థినిలకు పెట్టలేదు

**మహా భద్రాచలం:** గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో శనివారం జరిగిన సంఘటనపై ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ వెంటనే స్పందించి విచారణకు ఆదేశించారు. విచారణ అనం తరం జరిగిన సంఘటన గురించి వివరిం చారు.శనివారం ఉదయం విద్యార్థినిలకు వడ్డించిన అల్పాహారం పొంగలిలో పురుగులు ఉండటాన్ని గమనించిన సిబ్బంది ప్రిన్సిపాల్ కు తెలిపారని పి ఓ అన్నారు.వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ గమనించి ఆ అల్పాహారాన్ని వడ్డించడం నిలిపివేసి తిరిగి మళ్ళీ అల్పాహారం తయారు చేయించి విద్యార్థినిలకు పెట్టారాని, అప్పటివరకు పిల్లలు ఉపవాసం ఉండకుండా బిస్కెట్లు ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు. డి ఎం సివిల్ సప్లైస్ నుండి వచ్చిన 19 క్వింటాల బియ్యంలో కొన్ని పాత స్టాకు ఉండడం వల్ల వాటిలో పురుగులు వచ్చినట్లు గుర్తించి వాటిని జీసీసీ కి తిరిగి పంపించి వాటి స్థానంలో మంచిగా ఉన్న బియ్యాన్ని తెప్పించడం జరిగినదని తెలిపారు.

## మధిర రైల్వేకి "ఆంధ్ర" గిట్టుబాటు!

**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్రంలోకి రావాల్సిన ఆదాయం మరోసారి ఆంధ్రకు తరలిపోతోంది. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన 11 సంవత్సరాల తరువాత కూడా పరిపాలనా పరంగా కేంద్రం తీసుకుంటున్న అన్యాయ నిర్ణయాలు ఇప్పుడు మధిర రైల్వే స్టేషన్ రూపంలో బయటపడుతున్నాయి. ఇప్పటివరకు సికింద్రాబాద్ డివిజన్‌లో కొనసాగుతున్న మధిర రైల్వే స్టేషన్‌ను తాజాగా ఏర్పాటైన సౌత్ కోస్టల్ రైల్వే జోన్‌లోని విజయవాడ డివిజన్ పరిధిలోకి మార్చడం ద్వారా అది తెలంగాణ కోసమే కాదని స్పష్టం అవుతోంది. ఈ మార్పుతో పాటు మధిరకు వస్తున్న రైల్వే ఆదాయం, పరిపాలన మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోకి వెళ్లిపోతుంది. ముఖ్యంగా మధిర రైల్వే స్టేషన్ మీద ఆధారపడే వేలాది మంది ప్రయాణికులకు ఇది ప్రత్యక్షంగా నష్టమే కాకుండా భవిష్యత్తులో రైళ్ల ఆగకపోవచ్చన్న ఆందోళనలూ ఉన్నాయి. ఈ పరిణామాల పట్ల ప్రజలు స్పష్టంగా స్పందించాల్సిన అవసరం వచ్చింది. మౌనం మూలం అవకాదు... మధిరను కాపాడుకోవాలి.

### రైల్వే పరిపాలనలో మార్పు - మధిరకు వేట?

తెలంగాణ రైల్వే ప్రయాణికులకు ఇది షాక్‌కు దారి తీసే వార్తే. దశాబ్దాలుగా సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న మధిర రైల్వే స్టేషన్‌ను ఇప్పుడు విజయవాడ డివిజన్ పరిధిలోకి తీసుకెళ్లే ప్రక్రియ మొదలైంది. కొత్తగా ఏర్పాటు చేసిన సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి ఈ మార్పు జరుగుతుంది. ఆపై మధిరకు సంబంధించి ప్రతి పైసా ఆదాయం, సర్వీసుల నిర్వహణ, రైళ్ల ఆపరేషన్లు అన్నీ ఆంధ్ర ప్రదేశ్ పరిపాలనలోకి వెళ్తాయి.

### వైఖరి మారిన రైళ్లు - ఆగకుండా వెళ్తున్న వైనం

ఇప్పటికే మధిరలో పలు కీలక రైళ్లు నిలిపేయడం లేదన్న ఉలిక్కిపడే వాస్తవం బయటపడింది. ఉదాహరణకు, పద్మావతి ఎక్స్‌ప్రెస్, కరీంనగర్ ఎక్స్‌ప్రెస్ వంటివి ఖమ్మం నుంచి విజయవాడ వెళ్లేటప్పుడు మధిరలో ఆగుతున్నా, తిరుగు ప్రయాణంలో ఆగడం లేదు. ఇదే విధంగా మధిర ప్రజలకు అవసరమైన రైళ్లను తగ్గించేందుకు ఇదే తొలిదశ కాగలదన్న భావన గట్టిపడుతోంది. ఇది కేవలం పరిపాలనా మార్పే కాదు... ప్రజలపై మౌనంగా వేసిన బాదుడే.

### మధిర సెక్షన్‌లో 8 కిలోమీటర్లే - కానీ అంతులేని బాధ

రైల్వే సెక్షన్ పరంగా చూస్తే మధిర రైల్వే లైన్ దెందుకూరు %-% పందిళ్లపల్లి మధ్యన కొనసాగుతుంది. కానీ ప్రస్తుతం విజయవాడ డివిజన్ పరిధిలోకి కలుపుతున్న కొండపల్లి – మోటమర్రి వరకు మాత్రమే 8 కిలోమీటర్ల మార్పు ఉంది. అయినా, ఈ చిన్న మార్పే మధిర రైల్వే స్టేషన్ భవిష్యత్తును పూర్తిగా తారుమారు చేస్తోంది. ఇటువంటి పరిణామం మధిర స్టేషన్ ప్రాముఖ్యతను తగ్గించే ప్రమాదం కలదు. దీని వల్ల రైళ్లు ఆగే అవకాశం తగ్గుతుంది, ప్రయాణికులకు అసౌకర్యాలు పెరుగుతాయి.

### తెలంగాణ ఆదాయం ఆంధ్రకు ఎందుకు?

రైల్వే ఆదాయం అనేది రోజూ వేల మంది ప్రయాణికుల, వాణిజ్య ఉద్దేశాలపై ఆధారపడుతుంది. మధిర నుంచి అనేక మంది ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, కూలీలు రైళ్లలో ప్రయాణిస్తున్నారు. ఈ స్టేషన్ ద్వారా వచ్చే ఆదాయం తెలంగాణ ప్రభుత్వానికి చేరాల్సింది కానీ, డివిజన్ మార్పుతో అది విజయవాడకు చేరుతుంది. అంటే కేంద్ర ప్రభుత్వం ఒక రాష్ట్ర హక్కును మరో రాష్ట్రానికి బహుమతిగా ఇవ్వడమే!

